“అల్లాహుమ్మ ఖినీ అజాబక యౌమ తజ్మ’ఉ అవ్ తబ్’అసు ఇబాదక్” (ఓ అల్లాహ్! నీవు నీ దాసులను సమీకరించే దినమున లేదా నీవు నీ దాసులను తిరిగి బ్రతికించే దినమున (పునరుత్థాన దినమున) నీ శిక్ష నుండి నన్ను రక్షించు).”

హుదైఫహ్ ఇబ్న్ అల్ యమాన్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రకు ఉపక్రమించినపుడు, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం తన చేతిని తలక్రింద ఉంచుకుని, అపుడు ఇలా పలికేవారు: “అల్లాహుమ్మ ఖినీ అజాబక యౌమ తజ్మ’ఉ అవ్ తబ్’అసు
ఇబాదక్” (ఓ అల్లాహ్! నీవు నీ దాసులను సమీకరించే దినమున లేదా నీవు నీ దాసులను తిరిగి బ్రతికించే దినమున (పునరుత్థాన దినమున) నీ శిక్ష నుండి నన్ను రక్షించు).”
[ప్రామాణికమైన హదీథు] [అత్తిర్మిదీ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రకు ఉపక్రమించినపుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం తన కుడి చేతిని దిండుపై ఉంచి, ఆ అరచేతిపై తన కుడి చెంపను ఆనించి ఇలా పలికేవారు: “అల్లాహుమ్మ” (ఓ అల్లాహ్!) నా ప్రభూ! “ఖినీ” నన్ను రక్షించు, నన్ను కాపాడు; “మిన్ అజాబక” నీ శిక్ష నుండి, నీ దండన నుండి; “యౌమ తజ్మఉ, ఔ తబ్’అసు ఇబాదక్” నీ దాసులను సమీకరించే దినము నాడు లేదా నీ దాసులను తిరిగి జీవింపజేసే దినము (పునరుథ్థాన దినము) నాడు.”

http://www.sunnah.global/hadeeth/te/show/6167